పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# త్యాగానికి నిలువెత్తు రూపం పొట్టి శ్రీరాములు

కోవూరు పెన్ పవర్ మార్చి 16. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు కంభం విజయ రామిరెడ్డి, శాసనమండలి సభ్యులు బూదాటి రాధయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్ళపాక అనురాధ, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రవణయ్య లతో కలిసి టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలుగురాష్ట్రం ఏర్పాటుకు తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు.గతంలో ఒకే రాష్ట్రంలో అనేక భాషలు మాట్లాడే పరిస్థితి ఉన్న కారణంగా పలు సమస్యలు ఎదురయ్యేవి. పొట్టి శ్రీరాములు పోరాటాలతో తెలుగు భాషా రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది.మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ ఆశయాలకొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరజీవి పొట్టి శ్రీరాములు కార్యక్రమంలో టీడీపీ నేతలు కోట గురుబ్రహ్మం, పి యల్ రావు, బొల్లి నేని రామారావు, ధర్మవరపు సుబ్బారావు, పనబాక భూలక్ష్మి, డా.ఊరందూరు సురేంద్ర బాబు, షేక్ రసూల్, షేక్ అమ్ముల్లా, వరికుంట్ల(రాజా)సురేష్, సాబీర్ ఖాన్, మన్నెం పెంచల నాయుడు, నన్నే సాహెబ్, గుమ్మడిపూడి కళ్యాణ్, బీవీ లక్ష్మీ, ధర్మవరపు గణేష్, అంకయ్య , హాజరత్ కుమార్ శెట్టి, సోమిశెట్టి మధుసూదన్, యల్ సి రమణా రెడ్డి, గోవింద రాజులు, నెల్లూరు



మురళి, ఉప్పు భాస్కర్, సురేంద్ర, మునుస్వామి, శ్రీదేవి, పద్మమ్మ, తనూజ, ప్రమీల, ఈదర శ్రీనివాసులు, వెంగయ్య, బుజ్జయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవికి 125 వ జయంతివేడుకలు

## వాసవి క్లబ్ సెవెన్ లయన్స్, వనిత లెజెండ్స్ ఆధ్వర్యంలో వేడుకలు





కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చి 16 కావలి పట్టణంలో "వాసవి క్లబ్ సేవన్ లయన్స్" మరియు "వాసవివనిత క్లబ్ లెజండ్స్" ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు125 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చిరు వ్యాపార మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వక్తలు గాధంశెట్టి వేణుగోపాల్,అనుమల శెట్టి కామాక్షి,సువర్ణ శ్రీనివాసులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తారీఖున ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 56 రోజులు తర్వాత అమరులైనారని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలుపెరగని సంఘ సేవకుడు, ఆదర్శ గాంధీయవాది, స్వాతంత్ర ఉద్యమంలో జైలు జీవితం అనుభవించిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. సంఘ సంస్కరణలు కోసం, దళితులను దేవాలయాల్లోకి ప్రవేశించడానికి అనేక సాంఘిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలను చైతన్యపరచి, అలాగే గాంధీజీ సిద్ధాంతాలపై నమ్మకంతో అహింసా మార్గంలో పోరాడి అశువులు బాసినట్లు తెలిపారు.ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకోసం నాంది పలికారని అన్నారు. అమరజీవి కి రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమరావతి లో 6.8 ఎకరాలలో 58 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి ,ఈ రోజు ప్రారంభించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలన్నారు .ఈకార్యక్రమంలోవాసవి క్లబ్ సేవన్ లయన్స్ అధ్యక్షులు సువర్ణ శ్రీనివాసులు,కార్యదర్శి పెసల పవన్,కోశాధికారి రాజా సుబ్బారావు, జిల్లా వాసవి క్లబ్ డి. ఓ డా.పాదర్తి నాగరాజు,గాధం శెట్టి వేణుగోపాల్,అనుమల శెట్టి శివ,పెట్టుగాని రమేష్, ఇడిముక్కల శ్రీధర్, సరబూ సత్యనారాయణ,పొన్నారు మళ్ళీ,శేగు రంగం,అచ్చుత శ్రీకాంత్,గొల్ల పాపయ్య, వాసవి క్లబ్ వనిత లెజండ్స్ IPC అనుమాలశెట్టి కామాక్షి , జోన్ చైర్మన్ దుగ్గిశెట్టి హేమలత ,వైస్ ప్రెసిడెంట్లు బొగ్గరపు శ్రీలక్ష్మి, కొలిపార దుర్గా,జాయింట్ సెక్రటరీ అమర కామాక్షి, తదితరులు పాల్గొన్నారు.

# రామ్ జీ వద్దు.. గాంధీ ముద్దు -- ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరే కొనసాగాలి"



శ్రీకాళహస్తి , పెన్ పవర్ , మార్చి, 16 : ఉపాధి హామీ పథకాన్ని మహాత్మా గాంధీ పేరుతోనే కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. సోమవారం శ్రీకాళహస్తిలోని సుందరయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలకృష్ణ అధ్యక్షతన తిరుపతి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దడాల సుబ్బారావు మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. మహాత్మా గాంధీ పేరుతో కొనసాగుతున్న పథకానికి మత రంగు పూసి గాంధీ పేరును తొలగించి కొత్తగా "విబిజి రామ్ జీ" పేరుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఏడాదికి వంద రోజుల పని దినాలు కల్పిస్తామని వ్యవసాయ కూలీలను నమ్మబలికి, బడ్జెట్‌లో నిధులు తగ్గించడం ద్వారా కూలీలకు ద్రోహం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాత విధానంలో ఈ పథకానికి కావాల్సిన నిధుల్లో 90 శాతం కేంద్ర ప్రభుత్వం, కేవలం 10 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయని చెప్పారు. అయితే ఇప్పుడు ఆ నిష్పత్తిని 60:40గా మార్చి కేంద్రం పథకం నుంచి తప్పుకోవాలని చూస్తోందని, దీంతో రాష్ట్రాలపై భారం మోపాలని యోచిస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలంటే వ్యవసాయ కూలీలంతా ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ఏప్రిల్ 29, 30 తేదీలలో సత్యవేడులో జిల్లా మహాసభలు, మే 6, 7, 8 తేదీలలో అమలాపురంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి దాసరి జనార్దన్, అంగేరి పుల్లయ్య, గురవమ్మ, రమణయ్య, రాజగోపాల్, శంకరయ్య, మునిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మార్చి 16. ప్రారంభం విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు ప్రాథమిక మెట్టుగా భావించే పదవ తరగతి పరీక్షలను లక్షలాది మంది విద్యార్థులు విద్యార్థినిలు ఉత్కంఠ భరిత వాతావరణం లో సోమవారం పరీక్షలను రాశారు తమ పిల్లలు మొదటిసారిగా ప్రభుత్వ పరీక్షలకు హాజరవుతున్న సందర్భంగా వారి తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాల వరకు వచ్చి పరీక్షల్లో భయపడకుండా రాయాలని ఉత్తమ విద్యకు తొలిమెట్టుగా భావించే పదవ తరగతి నే అత్యధిక మార్కులలో విజయం సాధించాలని వారు పిల్లలకు ఇతపాది చేయడం కనిపించింది బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని వారు కేంద్రాలలో ఈ పరీక్షలు ఎంతో కట్టుదిట్టంగా నిర్వహించారు, గతం ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ప్రైవేటు పాఠశాలల్లో ఈ పరీక్షలను నిర్వహించడం పట్ల కొన్ని వర్గాల్లో అయింది పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎంతో ప్రతిష్టాత్మకమైన స్థానిక డివిఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని తీసివేయడం అనుమానాలకు తావిస్తుంది గతంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నప్పటికీ పదవ తరగతి పరీక్షలను కూడా నిర్వహించిన సందర్భాలు ఉన్నాయని ఉపాధ్యాయ వర్గాల్లోనే చర్చ సాగుతోంది ఏదేమైనాప్పటికీ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు మొదటి రోజున ఎంతో ఉత్సాహంగా రాశారు.

# తెలుగుజాతి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ



నెల్లూరు పెన్ పవర్ మార్చి 16. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగు జాతికి ప్రత్యేక గుర్తింపు చేస్తూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ గర్వకారణమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో అమరావతిలో సోమవారం జరిగిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు పోరాడిన శ్రీరాములు త్యాగాన్ని చాటిచెప్పేలా ఈ స్మృతీవనం ఏర్పాటు జిల్లా వాసిగా తమకు గర్వకారణమని అన్నారు. జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల వ్యయంతో తలపెట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు చేశారన్నారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. రెండో దశలో ఇక్కడ మ్యూజియం, ఫోటో గ్యాలరీ, ఆడిటోరియం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను నిర్మించనున్నారని అన్నారు.

# మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చి 16 తెలుగు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములు అని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని సోమవారం కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన నివాసంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, నాయకులు జంపాణి రాఘవులు, కనుమర్లపూడి వెంకటనారాయణ, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు తదితరులు మాట్లాడారు. పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల కోసం చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు త్యాగమే నాంది పలికిందన్నారు. పోరాట పటిమకు, కార్యదీక్షకు ప్రతిబింబంగా నిలిచిన పొట్టి శ్రీరాములును యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు, దళితులకు ఆలయ ప్రవేశం కోసం నిరాహార దీక్ష చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. అమర జీవి ప్రాణ త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఆయన నిరాహార దీక్ష చేయడం వల్లే తెలుగురాష్ట్రం ఏర్పాటయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపినాయకులు వాయిల తిరుపతి, కందుల శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, నాగాచారి, రేమల గోవిందరెడ్డి, టీచర్ కృష్ణారెడ్డి, కనపర్తి రాజా, పరుసు మాల్యాద్రి, అన్నపూర్ణ శ్రీను, ఆకుమల్ల శ్రీనివాసులు, చైతన్య, ఆత్మకూరి రాజేష్,షేక్ పార్ధు,వైఎస్ఆర్సిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కావలిలో 151 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ మార్చ్ 16 కావలి పట్టణంలోని జండా చెట్టు సమీపంలో తూమాటి వారి వీధిలో పదవ నెంబర్ రేషన్ దుకాణం నుండి అక్రమంగా తరలిస్తున్న 151 బస్తాల రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ఏ ఎస్,ఓ పుల్లయ్య ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ అధికారులు సోమవారం తెల్లవారు జామున దాడులు నిర్వహించి రేషన్ డీలర్ గౌస్ బాషా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ బియ్యాన్ని కావలి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేయించారు. అలాగే సదరు రేషన్ డీలర్ పై నిత్యవసరాలు చట్టం కింద 6 ఏ కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

# గూడూరులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్





గూడూరు, పెన్ పవర్, మార్చి,16: గూడూరు పట్టణంలోని డి ఎన్ ఆర్ కమ్యూనిటీ హాల్ ప్రక్కన నూతనంగా ప్రారంభించిన మెడికేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి ఆసుపత్రులు ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గూడూరు ,పరిసర ప్రాంత ప్రజలు ఈ హాస్పిటల్ సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం రైతన్న మీ కోసం వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా చెన్నూరు గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ పథకాల లబ్ధిదారులైన రైతులను కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పని తీరుపై రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలను వారికి వివరించారు. అలాగే రైతులకు కరపత్రాలను అందజేసి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.

# 8, 9, 10 తేదీల్లో పుట్టపర్తిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశం

పుట్టపర్తి : పెన్ పవర్, మార్చి, 16: శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు తర్వాత మొదటిసారిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశం పుట్టపర్తి కేంద్రంగా ఏప్రిల్ 8, 9, 10వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ తెలిపారు. సోమవారం ఆయన పుట్టపర్తిలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశానికి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, యు.వాసుకి హాజరు కానున్నారని తెలిపారు.

# వరి పొలాన్ని ధ్వంసం చేసిన ఏనుగులు



పలమనేరు,పెన్ పవర్, మార్చి 16, నియోజకవర్గ పరిధి, గంగవరం మండలంలోని కల్లుపల్లె పంచాయతీ సామరాజుపల్లె సమీపంలోని వరి పొలాన్ని ఏనుగులు ధ్వంసం చేశాయి. ఈమేరకు భాదిత రైతు వెంకటమ్మ మాట్లాడుతూ.. ఆదివారం రాత్రి తమకు చెందిన ఒక ఎకరా వరి పొలాన్ని ఏనుగులు తొక్కి ధ్వంసం చేశాయని,ఇందులో దాదాపు అర్ధఏకరాకు పైగా పూర్తిగా పడిపోయిందని ఆమె వాపోయారు.దీనిపై సంబంధిత అటవీశాఖ అధికారులు చొరవ చూపి తమను ఆదుకోవాలని ఆమె కోరారు.

# తొట్టంబేడు మండలంలో ట్రాన్స్ఫార్మర్ చోరీలు -- నీరు లేక పంటలు ఎండిపోతాయేమోనని రైతుల ఆవేదన





తొట్టంబేడు , పెన్ పవర్, మార్చి, 16 : తొట్టంబేడు మండలంలోని పెద్ద కనపర్తి, దయనేడు, చిట్టత్తూరు గ్రామాల్లో గత మూడు రోజులుగా వరుసగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురవుతున్న ఘటనలు చోటుచేసుకోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం కావడంతో వరి పైరుకు చివరి తడి నీళ్లు వేయలేక రైతులు గుండెలు బాదుకుంటున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి పంటలు సాగు చేస్తున్నామని, అప్పులు చేసి మోటర్లు కొనుగోలు చేసి సాగు చేసిన పంటకు ఇప్పుడు నీళ్లు పెట్టే పరిస్థితి లేకపోవడంతో తీవ్రంగా ఆందోళన చెందుతున్నామని రైతులు చెబుతున్నారు. ట్రాన్స్ఫార్మర్లు లేకపోవడంతో మోటర్లు పనిచేయకపోవడంతో పంటలు ఎండిపోతాయేమోనన్న భయంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. పెద్ద కనపర్తి గ్రామానికి చెందిన నెలవల గురవయ్య, రాఘవయ్య, రామ్మూర్తి, దయనేడు గ్రామానికి చెందిన జగదీష్, చిట్టత్తూరు గ్రామానికి చెందిన వి. సుబ్రహ్మణ్యం, పి. ప్రకాశ్ రెడ్డి, జై చిరంజీవి రెడ్డి లకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. ఈ ఘటనలతో గ్రామాల్లో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.ల ఇదిలా ఉండగా ఈ ఘటనపై ఎస్ఐ బాలకృష్ణను వివరణ కోరగా, స్టార్టర్లు చోరీకి గురైన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# ప్రతి పంచాయతీకి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రచార రథం -- చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, మార్చి, 16 : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రచార రథాన్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంపించేలా చర్యలు తీసుకుంటున్నామని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని మొత్తం 135 గ్రామ పంచాయతీల్లో ఈ ప్రచార రథం తిరుగుతూ ఆలయ ప్రాశస్త్యాన్ని ప్రజలకు తెలియజేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రచార రథం ద్వారా ఆలయంలో జరుగుతున్న వివిధ పూజలు, సేవలు, ఉత్సవాల వివరాలను భక్తులకు తెలియజేయడంతో పాటు దేవస్థానం కల్పిస్తున్న సదుపాయాల గురించి కూడా అవగాహన కల్పిస్తామని చెప్పారు. అలాగే పూజా టిక్కెట్ల వివరాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై కూడా సమాచారం అందించబడుతుందని తెలిపారు. ఇప్పటికే కొత్త ఈఓ బీకే వెంకటేశులు దేవస్థానం అద్దె గదుల్లో బస చేసే భక్తులకు అన్నప్రసాదం అందించేలా తీసుకున్న చర్యలు అభినందనీయమని చైర్మన్ పేర్కొన్నారు. అలాగే భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సులను ఇకపై ఆర్టీసీ బస్టాండ్ నుంచి దేవస్థానం వరకు నడిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. చైర్మన్ ఛాంబర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై వస్తున్న విమర్శలను కూడా ఆయన ఖండించారు. సీసీ కెమెరాలు తన హయాంలో కొత్తగా ఏర్పాటు చేసినవి కాదని, గతంలో కూడా చైర్మన్‌లు ఏర్పాటు చేసుకున్నారని గుర్తుచేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఆలయంలో జరిగే అవినీతి, అక్రమాలను అడ్డుకోవడం సులభమవుతుందని అన్నారు. కొందరు అక్రమార్కులు ఈ చర్యను జీర్ణించుకోలేక అనవసర ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ స్వామి వారి సేవలో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ స్పష్టం చేశారు. ట్రస్ట్ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుని ప్రచార రథాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఒక్కో రోజు ఒక గ్రామం చొప్పున పంపేలా అనుమతి తీసుకుంటామని ఆయన తెలిపారు.

# తల్లి జ్ఞాపకార్థం ప్రాంతీయ ఆసుపత్రికి కుర్చీలు బహూకరించిన డాక్టర్ షరీనా



గూడూరు, పెన్ పవర్, మార్చి,16: గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రికి జయ విశ్వసమ్మ 8వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమార్తె, ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా 20 కుర్చీలను బహూకరించారు. తన తల్లి జ్ఞాపకార్థంగా ఈ కుర్చీలను అందజేయడం జరిగిందని డాక్టర్ షరీనా తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ,వారి బంధువులు కూర్చునేందుకు ఇవి ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ డాక్టర్ షరీనా చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ ప్రసూన,నర్సింగ్ సూపరిడెంట్ సువర్ణ కాంతం,హెడ్ నర్సులు,బ్లడ్‌బ్యాంక్ టెక్నీషియన్‌మౌలాలి ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ని కలిసిన చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి



నెల్లూరు పెన్ పవర్ మార్చి. సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి జిల్లా గ్రంథాలయం సంస్థ అభివృద్ధికి మీ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ని కోరిన జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి

# ప్రత్తిపాడులో 17 రోజులుగా పెద్దపులి సంచారం

కాకినాడ : పెన్ పవర్, మార్చి, 16: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో 17 రోజులుగా పెద్దపులి సంచారం అక్కడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. పులిని పట్టుకునేందుకు అటవీశాఖ ప్రత్యేక బృందాల ప్రయత్నాలు కొనసాగుతున్నా ఇప్పటివరకు ఫలితం లేదు. గత (ఆదివారం) రాత్రి శంఖవరం మండలం మండపం వద్ద పోలం బూరయ్య అనే రైతు గేదె దూడపై పులి దాడి చేసింది. ప్రస్తుతం శంఖవరం మండలం, జి.కొత్తపల్లి సమీపంలో పెద్దపులి, ప్రత్తిపాడు లేదా రౌతులపూడి మండలాల వైపు పులి ప్రయాణించే అవకాశముందని, మూడు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# ఆర్డీవో కార్యాలయం వద్ద తాగునీటి సదుపాయం కల్పించాలి -- బీఎస్పీ వినతి



గూడూరు, పెన్ పవర్,మార్చి,16: గూడూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం (ఆర్డీవో) వద్ద అర్జీదారులకు తాగునీటి సదుపాయం కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. గూడూరు నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జ్ ఎల్.వి. సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ తదితరులు ఆర్డీవోను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఎల్.వి. సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి రోజు వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్డీవో కార్యాలయానికి వస్తున్నారని తెలిపారు. అయితే కార్యాలయం వద్ద సరైన తాగునీటి సదుపాయం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేసవి కాలంలో తాగునీరు అత్యవసరమని పేర్కొంటూ నీటి కుండల్లో శుభ్రమైన మంచినీరు అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే కార్యాలయం వద్ద అర్జీదారుల కోసం ఏర్పాటు చేసిన షెల్టర్ పరిశుభ్రంగా లేకపోవడం,

బాత్రూం సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై స్పందించిన ఆర్డీవో తాగునీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గొర్రిపాటి వెంకటేశ్వర్లు, జి. వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్‌లో పీటీఎం సమావేశం





గూడూరు, పెన్ పవర్, మార్చి,16: గూడూరు పట్టణ సమీపంలోని శారదా నగర్‌లో ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో ఆదివారం పేరెంట్--టీచర్ మీటింగ్ (పీటీఎం) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థితిగతులపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించి, భవిష్యత్తులో విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా మార్గనిర్దేశం చేశారు. అనంతరం తల్లిదండ్రుల కోసం వాలీబాల్, బ్యాడ్మింటన్, త్రోబాల్ వంటి క్రీడా పోటీలు నిర్వహించగా వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి పాఠశాల కరస్పాండెంట్ బుస్సారెడ్డి శ్రీకాంత్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరెంట్--టీచర్ సమావేశాల ద్వారా విద్యార్థుల పురోగతిని తెలుసుకోవడంతో పాటు వారి సృజనాత్మకతను

పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయడం అవసరమని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా పాఠశాలలో ఇటువంటి సమావేశాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని చెప్పారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం సుధేష్ణ, దయాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నమశ్శివాయ, హెడ్మాస్టర్ సురేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఘన నివాళులు -- శ్రీకాళహస్తిలో విగ్రహ ప్రతిష్ఠకు ప్రకటన







శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,మార్చి, 16:తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, అధికారులు ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.ల అలాగే ఒక కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తూ, వచ్చే ఏడాది పొట్టి శ్రీరాములు జయంతి నాటికి శ్రీకాళహస్తి పట్టణంలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని తెలిపారు. ఆయన ఆశయాలు, త్యాగస్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ఆశయాల సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఓబీసీ మహాధర్నాలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్




నెల్లూరు. పెన్ పవర్, మార్చి, 16: దేశవ్యాప్తంగా ఓబీసీ వర్గాల హక్కులు, సంక్షేమం మరియు సామాజిక న్యాయం సాధన కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబీసీ మహాధర్నా కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ పాల్గొన్నారు ఈ మహాధర్నా కార్యక్రమంలో ఓబీసీ వర్గాలకు సంబంధించిన పలు ముఖ్యమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, ఓబీసీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక విధానాలు అమలు చేయాలని నాయకులు కోరారు అలాగే విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకాన్ని అన్ని ఓబీసీ కులాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు సమానంగా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన ఓబీసీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యావకాశాలు కల్పించవచ్చని వారు అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కూడా మహాధర్నాలో ప్రధానంగా డిమాండ్ చేశారు. స్థానిక స్వయంప్రతిపత్తి సంస్థల్లో ఓబీసీ వర్గాల ప్రాతినిధ్యం పెరగడం ద్వారా సామాజిక సమానత్వం మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఇకపోతే, కేంద్ర ప్రభుత్వం ఓబీసీ సబ్ ప్లాన్ను సమర్థవంతంగా అమలు చేయాలని కూడా ఈ కార్యక్రమంలో డిమాండ్ చేశారు. ఓబీసీ వర్గాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను పారదర్శకంగా మరియు సమర్థంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ దేశంలో ఓబీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

# విజయ వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్య అవగాహన కార్యక్రమం







శ్రీకాళహస్తి , పెన్ పవర్, మార్చి ,16 : విజయ వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో, టాటా ట్రస్ట్ వారి సహకారంతో సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోషకాహారం అవసరం, విటమిన్ల ప్రాధాన్యత, అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న పోషకాహారం, అలాగే మధ్యాహ్న భోజన పథకంలో లభించే పోషకాలు మరియు వాటి ప్రాముఖ్యత గురించి వివరంగా తెలియజేశారు. అదేవిధంగా బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జయరావు కళాబృందం పాటలు మరియు నాటికల రూపంలో ప్రదర్శనలు ఇచ్చింది. ఈ ప్రదర్శనలు గ్రామస్తులను ఆకట్టుకుని, సామాజిక సమస్యలపై చైతన్యం పెంచాయి. ఈ అవగాహన కార్యక్రమం శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తొట్టంబేడు మండలంలోని ఈగువసంబాయిపాలెం గ్రామం, గుమ్మడిగుంట గ్రామం మరియు శాస్త్రి గిరిజన కాలనీలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ మరియమ్మ మరియు విజయ వాహిని ఫౌండేషన్ ప్రోగ్రాం అసోసియేట్ వి. లక్ష్మి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి, నివాళులు అర్పించిన కమిషనర్ ఎన్.మౌర్య, అధికారులు





తిరుపతి/పెన్ పవర్/మార్చి 16 తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కమిషనర్ ఎన్.మౌర్య, అధికారులు పుష్పాంజలి సమర్పించి, నివాళులు అర్పించారు. భాషాప్రయుక్త రాష్ట్రం కోసం 58 రోజుల పాటు సుదీర్ఘ నిరాహార దీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం నుంచే తెలుగు చరిత్ర పుట్టిందని కమిషనర్ తెలిపారు ప్రత్యేక రాష్ట్రం కోసమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో సైతం పాల్గొన్న హోప్ప మహనీయుడు తెలిపారు. బలహీన వర్గాల హక్కుల కోసం కూడా గొప్ప పోరాటం చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను గౌరవిస్తూ, ఆయన స్మృతిని రాబోయే తరాలకు స్ఫూర్తిగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

ఆయన సేవలకు గుర్తుగా అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం statue of sacrifice పేరుతో 58అడుగులతో విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ శారదా దేవి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వరరావు, ఏసీపీ మధు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ లో 240 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల జాతర.



నెల్లూరు పెన్ పవర్ మార్చి 16. 22వ తేదీ 23వ డివిజన్ పడారుపల్లిలో ప్రధాన ప్రారంభోత్సవం. ముఖ్యఅతిధిగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ. 27 కోట్ల వ్యయంతో చేపట్టి చెప్పిన మాటకు కట్టుబడి 60 రోజులలో పూర్తి చేసిన 240 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ మహోత్సవం 22వ తేదీ ఉదయం 10 గంటలకు 240 చోట్ల ఒకే సారి కూటమి నాయకుల సమక్షంలో ప్రజలే ప్రారంభిస్తారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో 60 రోజుల్లో పనులు పూర్తి.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. చెప్పిన మాటకు కట్టుబడి 22వ తేదీన ఉదయం 10:00 గం.లకు ఒకేరోజు ఒకే సమయానికి 240 చోట్ల ప్రజల సాక్షిగా కూటమి పార్టీ నాయకుల, కార్యకర్తల సమక్షంలో ప్రజలే ప్రారంభోత్సవ మహోత్సవాన్ని చేపట్టడం జరుగుతుంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. 23వ డివిజన్, పడారుపల్లిలో లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొంటారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ కు ఎంతచేసిన తక్కువే. ఒకటికి మూడుసార్లు నన్ను గుండెల్లో పెట్టుకున్నారు.రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తా.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ లో క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు తమ భుజాలపై వేసుకొని సహకరించారు కాబట్టే ఈ 240 అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఇంతటి అద్భుత అవకాశం నాకు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనాయకుడు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్,ఓట్లు వేసి 3వసారి ఎమ్.ఎల్.ఏగా చేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలకు, కష్టం చేసిన కూటమి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.నెల్లూరు రూరల్ అభివృద్ధికి అడుగడుగునా సహకరిస్తున్న జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనమండలి సభ్యులు ఉ నెల్లూరు టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు బీద రవిచంద్ర ప్రత్యేక ధన్యవాదాలు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

# షర్మిల ఠాగూర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి





శ్రీకాళహస్తి,పెన్ పవర్, మార్చి,16 : శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ మహిళా నాయకురాలు షర్మిల ఠాగూర్ కుటుంబంలో ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటన పట్ల మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షర్మిల ఠాగూర్ కుటుంబ సభ్యులు షేక్ ఫాతిమా, షేక్ మలాన్ అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసి ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం వారి నివాసానికి వెళ్లిన మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా, మైనారిటీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్, సాగిరాభి, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, జూమ్లేష్, ఫజల్, గఫూర్, ఆరిఫ్, పట్టణ యువత అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, అమ్మపాలెం సిరాజ్, జిలాని, అస్లాం, ఫిరోజ్, గౌస్ బాషా, షఫీ, కరిముల్లా, రసూల్, గిరి, చింత రాజేంద్ర, మురళి, నాగరాజు, రవి, నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలవకూరు ఇసుక రీచ్ వద్ద దాడి చేసిన వైసీపీ నాయకులను వెంటనే అరెస్టు చేయండి..

## సమస్య ఉంటే సానుకూలంగా ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలి...



పెళ్లకూరు, పెన్ పవర్, మార్చి 16 పెళ్లకూరు మండల పరిధిలోని కలవకూరు పంచాయతీ లో ఉన్న ప్రభుత్వ ఇసుక రీచ్ వద్ద శనివారం నాడు సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాజీ ఎన్ డి డి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మండల వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని అక్కడ ఉన్న వాహనాలను అడ్డుకోవడం జరిగింది. ఈ సంఘటనలో అక్కడ పనిచేస్తున్న సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి వారిపై దాడి చేశారని ఇది ఏమాత్రం మంచి పద్ధతి కాదని ఒకవేళ నిజంగా అనుమతులు లేకుండా ఇసుక రీచ్ ను నడుపుతున్నట్లయితే వారిపై ప్రభుత్వానికి కంప్లైంట్ చేయలే గాని ఇలా దౌర్జన్యంగా ప్రవర్తిస్తూ రౌడీయిజం చేయడం అమానుషం అని మండల తెదేపా నాయకులు మండిపడ్డారు. సోమవారం సాయంకాలం కొత్తూరు లో ఉన్న తేదాపా కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి దౌర్జన్యం చేసిన వైసీపీ నాయకుల పై వారి అరాచకాలపై మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక కొరత వలన ప్రజలు పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక పాలసీని ప్రవేశపెట్టింది. ఈ ఉచిత ఇసుక విధానంతో అనేకమంది ప్రజలు తమ గృహ అవసరాలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేసుకుంటూ ఆనందంగా ఉంటే దానిని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణ చేస్తున్నారన్నారు. మండలంలోని వైసీపీ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఓదార్పు కోసం ఆయన దృష్టిలో పడడం కోసం అని నెలవల కుటుంబంపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తూ ఇప్పుడు కూడా తమ ప్రభుత్వమే అధికారంలో ఉన్నట్టు దోపిడీలు దౌర్జన్యాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అడ్డుకున్న ప్రభుత్వ అధికారులపై మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ అంతు చూస్తామంటూ బెదిరిస్తున్నారని అన్నారు. ఇకనైనా మీ తీరు మార్చు పోకపోతే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకుండదని అన్నారు. ఈ సందర్భంగా పోలీసులకు దాడి చేసిన వైసీపీ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు సంచి కృష్ణయ్య, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీ కృష్ణారెడ్డి, స్వర్ణముఖి నది ఆనకట్ట మాజీ చైర్మన్ పేరంరమేష్ నాయుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పునబాక పోలయ్య, తెదేపా యువ నాయకులు చైతన్య కృష్ణారెడ్డి, తెదేపాసీనియర్ నాయకులు రాజారెడ్డి, మదన్ మోహన్ నాయుడు, సిద్దులయ్య నాయుడు, రాకేష్ రెడ్డి, మల్లు ప్రసాద్, వేణు రెడ్డి, కోట రమేష్, ఆర్ పరుశురాం, ఎం రవి పాల్గొన్నారు.

# తోఫాలను ఘనంగా పంపిణీ



సంగం పెన్ పవర్ మార్చి 16. సంగం మండల కేంద్రంలోని మసీదు వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇమామ్‌లు, మౌజాన్‌లకు రంజాన్ తోఫాలను ఘనంగా పంపిణీ చేశారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించిన ఈ తోఫాలను తెలుగుదేశం పార్టీ నాయకులు వారికి అందజేశారు.రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి మసీదులో ఉన్న ఇమామ్‌లు, మౌజాన్‌లకు తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయబోతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగం సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్,సంగం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మాఘం గిరి,టీడీపీ నాయకులు గునుపూడి గిరి,కాకు వెంకటేశ్వర్లు,శ్రీనివాస చౌదరి,మైనార్టీ నాయకులు ముతహార్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు కావాలి : విసి



కడప : పెన్ పవర్, మార్చి, 16: సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు కావాలని యోగివేమన విశ్వావిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. సోమవారం కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో భౌతికశాస్త్ర ఆచార్యులు డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో డిబిటి స్పాన్సర్డ్ నానో మెటీరియల్స్, డివైజెస్, టెక్నాలజీస్ అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహించారు. అతిథులుగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్, ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డాక్టర్. కె. జ్ఞానేశ్వర్, వై.వీ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండా రాజా శేఖర్, విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస్‌రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ భవిష్యత్తు స్థిరపడటానికి సరైన కెరీర్ ఎంపిక చాలా ముఖ్యమైందన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ తాము చదువుకున్న రోజుల్లో పరిశోధనలకు అవకాశాలు తక్కువగా ఉండేవని, ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదురయ్యేవని గుర్తుచేశారు. ప్రస్తుతం సైన్స్, ఇంజినీరింగ్ రంగాలలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జాతీయ సదస్సులో ప్రసంగించిన ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె. జ్ఞానేశ్వర్ నానో మెటీరియల్స్, డివైజెస్, టెక్నాలజీస్ వంటి ఆధునిక రంగాలు భవిష్యత్తు పరిశోధనలకు కీలకమని పేర్కొన్నారు.

## పాత కడప హరిజనవాడలో ప్రధాన డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయండి



కడప : పెన్ పవర్, మార్చి, 16: నగరంలోని ఒకటో డివిజన్ పాత కడప హరిజనవాడలో చిన్న చిన్న కాలువలన్నీ కలిపి వెళ్ళే ప్రధాన డ్రైనేజీ కాలువను తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం నగర పాలక సంస్థ గ్రీవెన్స్ డే లో డిప్యూటీ కమిషనర్ రాంబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ పాత కడప హరిజనవాడ ఏర్పడి చాలా సంవత్సరాలు అయిందని, ఇప్పటివరకు ప్రధాన డ్రైనేజ్ కాలువ ఏర్పాటు చేయలేదన్నారు. ప్రధాన డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయకపోవడం వల్ల మురుగునీరు అంతా ఒకేచోట పేరుకుపోయి ప్రజలకు జబ్బులు వస్తున్నాయని తెలిపారు. ఆ ప్రాంతమంతా విపరీతంగా దోమలు విలయతాండవం చేస్తున్నాయని చెప్పారు. మురుగునీరు పేరుకు పోవడం వల్ల చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు జబ్బుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. దీనికోసం లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఎదురవుతుందని వివరించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు అక్కడ మురుగునీరు నిలువ ఉండకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం మీద ఉందన్నారు.

# రాబోయే తరాలకు పొట్టి శ్రీరాములు ఆదర్శం.

## ఉద్యమాలకు పోరాటాలకు ఆయనే స్ఫూర్తి. --నగర కమిషనర్ ఎన్ మౌర్య.





తిరుపతి,పెన్ పవర్, మార్చి 16. అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు రాబోయే తరానికి ఆదర్శమని, ఆయన చేసిన త్యాగాలు పోరాటాలు ఎంతో పూర్తినిచ్చిందని అన్నారు తిరుపతి నగర కమిషనర్ ఎన్. మౌర్య. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.........భాషాప్రయుక్త రాష్ట్రం కోసం 58 రోజుల పాటు సుదీర్ఘ నిరాహార దీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం నుంచే తెలుగు చరిత్ర పుట్టిందని కమిషనర్ తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కోసమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో సైతం పాల్గొన్న గొప్ప మహనీయుడు తెలిపారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కూడా గొప్ప పోరాటం చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను గౌరవిస్తూ, ఆయన స్మృతిని రాబోయే తరాలకు స్ఫూర్తిగా అందించాల్సిణ బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఆయన సేవలకు గుర్తుగా అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం 58అడుగులతో విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ శారదా దేవి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వరరావు, ఏసీపీ మధు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా - మీకోసం వారోత్సవాలలో భాగంగా చెన్నూరు లో పీఎం కిసాన్ -అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కరపత్రం అందించిన ఎమ్మెల్యే- డాక్టర్ పాశం సునీల్ కుమార్







నెల్లూరు, పెన్ పవర్, మార్చి, 16: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు మండలం, చెన్నూరు గ్రామానికి సోమవారం నాడు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లశిరి శ్రీనివాసులు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెలబల్లి భాస్కర్ రెడ్డి, టిడిపి గూడూరు రూరల్ మండలం అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు ల ఆధ్వర్యంలో.... తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి ఎమ్మెల్యే ని శాలువాలు, గజమాలతో ఘనంగా సత్కరించి, భారీగా బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు, అనంతరం మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న.. రైతన్నా – మీకోసం వారోత్సవాలలో భాగంగా.... అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం ద్వారా నగదు తీసుకున్న రైతుల ఇంటి వద్దకు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్వయంగా వెళ్లి కూటమి ప్రభుత్వం పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు కరపత్రం అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు ముందు చెప్పిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. చెన్నూరు గ్రామంలోని నాయకులు స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను తెలియజేశారని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం విజయవంతం అయిందని రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 20వేల రూపాయలు నగదును రైతులు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ... చెన్నూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తే చెన్నూరు చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేని కోరారు, చెన్నూరు అరుంధతి వాడలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహాయాన్ని అందించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. చెన్నూరు గ్రామంలో మిగిలి ఉన్న కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువల పనులను ఎమ్మెల్యే సహకారంతో త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న వైయస్సార్ ఎల్లశిరి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ గా ప్రజలకు అందించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రతి ఒక్కరికి సకాలంలో ప్రభుత్వ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ నెలబల్లి భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లసరి శ్రీనివాసరెడ్డి, 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, డివిఎంసి సభ్యులు ఏసుపాక పెంచలయ్య, అబ్దుల్ రహీం, శ్రీకాంత్ రెడ్డి, మట్టం మురళి, చెన్నూరునీటి సంఘం అధ్యక్షులు హేమ కుమార్ రెడ్డి, మల్లి శ్యామల, కుందకూరు మౌనిక వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది వీఆర్వోలు, వెటర్నరీ వైద్య సిబ్బంది, బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైపర్ టెన్షన్ డే అవగాహన కార్యక్రమాల్లో రాష్టానికి ఫస్ట్ ర్యాంక్

అమరావతి : పెన్ పవర్, మార్చి, 16: వరల్డ్ హైపర్ టెన్షన్ డే –2025 సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాల నిర్వహణలో అనుసరించిన ఉత్తమ విధానాలకు జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మొదటి ర్యాంకు లభించిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించిందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా మే 17వ తేదిన వరల్డ్ హైపర్టెన్షన్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా రకరకాల పద్ధతుల్లో అవగాహన కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. గతేడాది మే 17 నుంచి జూన్ 16వ తేది వరకు అన్ని జిల్లాల్లో వివిధ కార్యక్రమాలు రాష్ట్రం నిర్వహించిందని తెలిపారు. సిఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రసంగాలు, జానపద గీతాలు, లఘుచిత్రాలు, బుర్రకథలు, ర్యాలీలు, విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, ఇతర అవగామన కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు.నెల రోజుల పాటు జరిగిన కార్యక్రమాల వివరాలు డిజిటల్ విధానంలో కేంద్రానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ పంపించిందని తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రైతన్న మీకోసం కార్యక్రమం లో పాల్గొన్న రైతు సంఘం అధ్యక్షుడు సురేష్ రెడ్డి



నెల్లూరు రూరల్ ( కొడవలూరు) పెన్ పవర్, మార్చి, 16: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం గుండాలమ్మ పాలెం గ్రామం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచన మేరకు గుండాలమ్మపాలెం గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని కొడవలూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు మరియు కోవూరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు గ్రామంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారికి ఈ కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వైస్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



జగ్గయ్యపేట పెన్ పవర్, మార్చి, 16: దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలకు దేశంలో బీజం వేసింది అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగమేనని నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చినబాబు అన్నారు. 10 మంది పొట్టి శ్రీరాములు లను నాకు అప్పగిస్తే స్వరాజ్యం తెచ్చి చూపిస్తానని మహాత్మా గాంధీ అన్నారంటే అమరజీవి పట్టుదల, అకుంఠిత దీక్ష ఎంతటిదో గుర్తించా లని ఆయన అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం సోమవారం పీఎస్సార్ చౌక్ లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ రాం చినబాబు, మున్సి పల్ చైర్మన్ రంగాపురం రాఘవేం ద్ర, జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వ ర్లు, రాష్ట్ర ఐవీఎఫ్ ఆధ్యాత్మిక కమిటీ ఉ పాధ్యక్షులు పేరూరి నరసింహారావు తదితరులు మాట్లాడుతూ 58 రోజులపాటు తెలుగు రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు చేసిన దీక్ష ఫలితమే నేడు తెలుగు వారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు అని అన్నారు. తెలుగు వారు ఎన్నటికి పొట్టి శ్రీరాములు ను మర్చిపోకూడదని అన్నారు. అనంతరం పేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. పట్టణ టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేక వెంకటేశ్వర్లు మైనేని రాధాకృష్ణ లతో పాటు కార్యక్రమంలో ఐవిఎఫ్ పట్టణ కమిటీ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాసరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మావతి, జిల్లా నాయకులు పెనుగొండ రామకృష్ణ, రాయపూడి రమేష్, కంభంపాటి రవికుమార్, చౌట రమేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం నేత కొత్తమాసు రామారావు, సంకా వెంకట్రావు, నీలిశెట్టి వాసు, నకిరికంటి తిరుపతిరావు, చిన్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను చేపట్టండి. విద్యార్థుల సంఖ్యని పెంచండి : యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పిలుపు



జగ్గయ్యపేట పెన్ పవర్, మార్చి, 16: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గం లోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మూడు మండలాల ప్రాంతీయ శాఖల సమావేశం యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన జగ్గయ్యపేటలోని టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ చేపట్టిన "ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పిద్దాం. ఊరి బడిని కాపాడుకుందాం" అనే కార్యక్రమంలో భాగంగా యుటిఎఫ్ కార్యకర్తలందరూ తాము పనిచేసే పాఠశాలలలో మిగతా ఉపాధ్యాయులను కలుపుకొని ఈ నెలాఖరులోగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను చేపట్టి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యని పెంచి పేద, మధ్యతరగతి వర్గాల వారికి దేవాలయం లాంటి ఊరి బడిని కాపాడుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించి తల్లిదండ్రులకు పంపిణీ చేయవలసిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ సుందరయ్య, ఎం కృష్ణయ్య, మహేశ్వర వెంకటేశ్వరరావు, జె సుధానంద్, అల్లిక నరసింహారావు, జి.ముక్తేశ్వరరావు, అజ్మీరు శ్రీను, సిహెచ్.రామారావు, హుస్సేన్ సాహెబ్, రషీద, పి వెంకటేశ్వర్లు, బి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 14 గ్రామాలకి ప్రతిరోజు శుద్ధ జలాన్ని సరఫరా చేస్తున్నాము.

- బుచ్చిపాలెం వాటర్ స్కీం నిర్వాహకులు పరుచూరి నాని.
- మీకు దమ్ముంటే గ్రామంలో కూర్చొని మాట్లాడుకుందాం రండి..?
- ఎవరు అభివృద్ధి చేశారో ఎవరు చేయలేదో తేల్చుకుందాం..





పెదకూరపాడు, క్రోసూరు పెన్ పవర్, మార్చి, 16: పల్నాడు జిల్లా, పెదకూరపాడు నియోజకవర్గం ,అమరావతి మండలంలో 5 గ్రామాలకు, పెదకూరపాడు మండలంలో 14 గ్రామాలకు జల జీవన్ మిషన్ ద్వారా బుచ్చియ పాలెం వాటర్ స్కీం నుండి నిత్యం శుద్ధ జలాలను అందిస్తుంటే టిడిపిలోనే కొందరు వ్యక్తులు మాపై అసత్య ప్రచారం చేస్తున్నారని బుచ్చియ పాలెం వాటర్ స్కీం నిర్వాహకులు పరుచూరి నాని పేర్కొన్నారు. బుచ్చియాపాలెం వాటర్ స్క్రీన్ వద్ద విలేకరుల సమావేశంలో నాని మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుండి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆయా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. టెండర్ దక్కకపోవడంతో సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణ సమయంలో కొన్ని పైప్లైన్లు మరమ్మత్తులకు గురవటంతో ఒకటి రెండు రోజులు మినహా నీటి సరఫరా ఎప్పుడు ఆపలేదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే గ్రామంలో కూర్చొని మాట్లాడుకోవాలని సూచించారు. వారంలో రెండు పర్యాయాలు ల్యాబ్ రిపోర్టు ఆధారంగా శుద్ధ జలాలను అందిస్తున్నామన్నారు. బుచ్చియ్యపాలెం గ్రామంలో జరిగే అభివృద్ధిని నిరంతరం అడ్డుపడి ఆటంకాలు సృష్టిస్తున్నారని వాపోయారు. గ్రామంలో ఇప్పటివరకు కోటి రూపాయలు అభివృద్ధి పనులు పెదకూరపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో చేశామన్నారు.గ్రామంలో కొందరు వ్యక్తులు స్వార్థంగా వ్యవహరిస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. స్కీం లో 14 మంది ఇబ్బంది పనిచేస్తున్నారని వారికి జీతాలు ఇవ్వటం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. జనవరి ఫిబ్రవరి నెలలు మాత్రమే జీతాలు ఆగాయని గుర్తు చేశారు. వారి వెంట గ్రామ సర్పంచ్ క్రాప పద్మజ, మాజీ సర్పంచ్ వీరశివుడు, లక్ష్మీనారాయణ, స్కీం వర్కర్స్ 9 మంది తదితరులు ఉన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు.. ఘన నివాళులు అర్పించిన నిజాంపట్నం ఆర్యవైశ్య సంఘ పెద్దలు...



నిజాంపట్నం:– పెన్ పవర్, మార్చి, 16: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం అర్పించి అమరజీవిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన పొట్టి శ్రీరాములు దేశభక్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కాలేపల్లి.గౌరీ శంకర్ అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా మండలంలోనినిజాంపట్నం మెయిన్ బజార్లో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలో అలంకరించి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతికగా నిలిచారన్నారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధించాలనే మహోన్నత లక్ష్యంతో ఆయన నిరాహార దీక్ష చేసి చివరకు తన ప్రాణాలను అర్పించడం చరిత్రలో చిరస్థాయి నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఆలమూరు కృష్ణారావు, ఆల్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొలిపర రామకృష్ణ, నిజాంపట్నం ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు ఆలపాటి శ్రీనివాసరావు, కొల్లిపర శ్రీనివాసరావు, ఆలపాటి కృష్ణకుమార్, ఆలపాటి మహేంద్ర కుమార్, నాలం సురేష్ కుమార్, ఎండూరి శ్రీనివాసరావు, గుడివాడ సుబ్బారావు, దబ్బకుట్టి బసవరాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...